నమస్తే తెలంగాణ
నిపుణ III
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
గురువారం 9 నవంబర్ 2023

| బానిస వంశ స్థాపకుడు ఎవరు? | బానిస వంశస్థుల్లో చివరివాడు ఎవరు? | భారత్‌లో ముస్లిమేతరులపై 'జిజియా' అనే మత పన్ను విధించినవారు? | భారత్‌లో ఎవరితో ఢిల్లీ సుల్తానుల పాలన మొదలైంది? | తుగ్లక్ వంశస్థుల్లో గొప్పవాడెవరు? |
|---|---|---|---|---|
| కుతుబుద్దీన్ ఐబక్ | కైకుబాదు | మహమ్మద్‌బిన్ ఖాసిం | కుతుబుద్దీన్ ఐబక్ | మహమ్మద్ బిన్ తుగ్లక్ |

# భారతీయులందరికీ వ్యక్తిగత స్వేచ్ఛను అందించే రాజ్యాంగ అధికరణం?

1. 'రాష్ట్ర సమాచార కమిషన్' కు 90 రోజుల్లో ఫిర్యాదు చేయవచ్చన్న సెక్షన్?
 1. 19 (1) 2. 6 (1)
 3. 19 (3) 4. 18 (1)
2. సెక్షన్ -4 (1) (బి) సమాచార చట్టం దేన్ని సూచిస్తుంది?
 1. సమాచారం పొందేటప్పుడు ఫీజు చెల్లించడం
 2. ముద్రణా ఖర్చు చెల్లించరాదు
 3. సమాచారంతోపాటు ముద్రణ ఖర్చు చెల్లించడం
 4. కార్యాలయ నోటు ఫైళ్లను చూసి అనుమతివ్వడం
3. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ గడువు లోపల సమాచారాన్ని తిరస్కరిస్తే సెక్షన్-20 ప్రకారం చెల్లించే గరిష్ఠ పరిహారం?
 1. 200 2. 250
 3. 2,500 4. 25,000
4. ప్రస్తుత కేంద్ర సమాచార కమిషనర్?
 1. నిత్యానంద్ 2. ఆరా
 3. సత్యానంద్ 4. సిన్హా
5. ప్రస్తుత రాష్ట్ర సమాచార కమిషనర్?
 1. డి. ఆరోరా 2. సత్యానంద్
 3. డిసౌజా 4. సి.డి. ఆరా / రాజా సదారాం
6. ఉపాధ్యాయులు సమాచార చట్టాన్ని ఎలా వ్యాప్తి చేయవచ్చు?
 1. తరగతి బోధన
 2. బోధనలో అనుసంధానించడం
 3. ఉపన్యాసాలివ్వడం
 4. మీటింగులు పెట్టడం
7. విదేశాలతో సంబంధాలు దెబ్బతీసే అంశాలను, వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన సమాచారాన్ని ...?
 1. ఇచ్చితీరాలి
 2. ఇవ్వవలసిన అవసరముంది
 3. ఇవ్వరాదు
 4. తగిన ఫీజుకు ఇవ్వవచ్చు
8. సెక్షన్-5 RTEలో దేన్ని నిషేధిస్తున్నది?
 1. బడిలో నమోదు తిరస్కరణ
 2. బడిలో నిలకడ
 3. గుణాత్మక విద్య
 4. మధ్యాహ్న భోజనం
9. క్యాపిటేషన్ ఫీజు వసూలు చేసినట్లు రుజువైతే పాఠశాల పదిరెట్లు చెల్లించాలన్న RTE - సెక్షన్?
 1. 5 2. 8 3. 19 4. 13
10. పిల్లలను బడికి పంపని తల్లిదండ్రులు శిక్షార్హులంటున్న RTE సెక్షన్?
 1. 10 2. 12 3. 13 4. 11
11. విద్యాహక్కు చట్టం అమలు, ఉల్లంఘన, ఫిర్యాదుల పరిష్కారానికి ఏవి పనిచేస్తాయి?
 1. యాజమాన్య కమిటీలు
 2. విద్యాశాఖ
 3. బాలల హక్కుల సంఘాలు
 4. బాలల హక్కుల కమిషన్లు

## డీఎస్సీ ప్రత్యేకం పీఐఈ&ఐసీటీ

12. ఆర్‌టీఈ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలు ఏ 'రిజిస్టర్‌'ను నిర్వహించాలి?
 1. జనన మరణాల రిజిస్టర్
 2. జనాభా రిజిస్టర్
 3. బడి పిల్లల వివరాల రిజిస్టర్
 4. గ్రామ విద్యా రిజిస్టర్
13. బాలల హక్కుల్లో సమాచార హక్కును సూచించే ప్రకరణం?
 1. 17 2. 18 3. 19 4. 20
14. ఆర్‌టీఈ చట్టం ప్రకారం ప్రతి విద్యార్థి "సంచిత ప్రగతి కోసం" ఏమి చేపట్టాలి?
 1. పరీక్షలు 2. మూల్యాంకనం
 3. నిరంతర మూల్యాంకనం
 4. సమగ్ర నిరంతర మూల్యాంకనం
15. యూఎన్‌వో బాలల హక్కులను ప్రకటించిన సంవత్సరం?
 1. 1924 2. 1950
 3. 1949 4. 1921
16. బాలల హక్కులపై యూఎన్‌వో ఒడంబడికపై భారత్ సంతకం చేసిన సంవత్సరం?
 1. 1950 2. 1924
 3. 1959 4. 1962
17. ప్రపంచ బాలల హక్కుల సదస్సు - 1989 ఏ హక్కును పొందుపర్చింది?
 1. జీవించే హక్కు 2. రక్షణ హక్కు
 3. అభివృద్ధి హక్కు
 4. భాగస్వామ్య హక్కు
18. బాలల హక్కుల సంవత్సరంగా యూఎన్‌వో ప్రకటించింది?
 1. 1979 2. 1989
 3. 1999 4. 2009
19. బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవం జరుపుకునే రోజు?
 1. ఆగస్టు -15 2. జనవరి -26
 3. జూలై -11 4. నవంబర్ -20
20. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (NCPCR) చైర్మన్?
 1. సోనియాగాంధీ
 2. రుక్మిణీ అరండేల్
 3. శాంతా సిన్హా
 4. విమలా సీతారామన్
21. అత్యవసర సమాచారం కోసం ఇచ్చిన గడువు?
 1. ఒక రోజు 2. 30 రోజులు
 3. 36 గంటలు 4. 48 గంటలు
22. సమాచార చట్టంలో సెక్షన్ - 19 (1) దేన్ని సూచిస్తుంది?
 1. పోలీసులకు ఫిర్యాదు చేయడం
 2. అప్పీలేట్ అథారిటీకి అప్పీలు చేయడం
 3. కార్యాలయ అధికారి వివరణ కోరడం
 4. జరిమానా విధించడం
23. లౌకిక విద్య (సెక్యులర్ ఎడ్యుకేషన్)ను అందిస్తున్న ప్రకరణం?
 1. 28 2. 25 3. 29 4. 24
24. అధికరణలు 29&30 ఏమి కల్పిస్తున్నాయి?
 1. లౌకిక విద్య
 2. విద్యా సాంస్కృతిక హక్కు
 3. దోపిడీ నిరోధించే హక్కు
 4. స్వాతంత్ర్యపు హక్కు
25. విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయుడికి వారానికి పని గంటలు ఎన్ని?
 1. 30 2. 22 3. 40 4. 45
26. రాజ్యాంగ ప్రకరణ -45 దేన్ని సూచిస్తుంది?
 1. సార్వత్రిక ప్రాథమిక విద్య
 2. సార్వత్రిక నిర్బంధ విద్య
 3. సార్వత్రిక నిర్బంధ ఉచిత ఎలిమెంటరీ విద్య
 4. సార్వత్రిక నిర్బంధ ఎలిమెంటరీ విద్య
27. సార్వత్రిక బాలల హక్కుల ప్రకటనను యూఎన్‌వో ఆమోదించిన రోజు?
 1. డిసెంబర్ 10, 1948
 2. డిసెంబర్ 20, 1959
 3. నవంబర్ 20, 1948
 4. డిసెంబర్ 10, 1959
28. సమాచార హక్కు చట్టం ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
 1. 1947 2. 1950
 3. 2005 4. 2009
29. భారతీయులందరికీ వ్యక్తి స్వేచ్ఛను అందించే రాజ్యాంగ అధికరణ?
 1. 19 (1) 2. 21
 3. 19 (2) 4. 27
30. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యలో "ఉచితం" అనే మాటలో గోచరిస్తున్న అర్థం?
 1. పుస్తకాలు ఉచిత పంపిణీ
 2. ఫీజులు లేకపోవడం
 3. విద్యకు సంబంధించిన వ్యయాన్ని నగదు రూపంలో అందించడం
 4. ఎలిమెంటరీ విద్యార్జనలో ఉన్న ఏ అడ్డంకినైనా తొలగించడం
31. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించే వారు NCTE రూపొందించిన ఏ పరీక్షలో అర్హత సాధించాలి?
 1. NET 2. TET
 3. SLT 4. SIT
32. ప్రాథమికోన్నత స్థాయిలో పాటించవలసిన విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి?
 1. 30:1 2. 40:1
 3. 35:1 4. 45:1
33. ఒక ప్రాథమిక పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉంటే, అందులో ఉండవలసిన ఉపాధ్యాయుల సంఖ్య?
 1. 4 2. 5 3. 12 4. 11
34. సాధారణ పరిస్థితుల్లో 30 రోజుల్లో సమాచారాన్ని అందించే అధికారిని ఏమంటారు?
 1. PIO 2. PEO
 3. PTO 4. PWO
35. H.J. రూపొందించిన సీఆర్‌సీ ఎన్ని సంవత్సరాలున్నవారిని బాలలుగా తెలిపింది?
 1. 21 2. 20 3. 18 4. 14
36. సీఆర్‌సీపై భారతదేశం ఏ సంవత్సరంలో సంతకం చేసింది?
 1. 1989 2. 1990
 3. 1991 4. 1992
37. కింది వాటిలో తప్పును గుర్తించండి?
 1. ప్లాంటేషన్ కార్మిక చట్టం - 1951
 2. బాలకార్మిక నిషేధ చట్టం - 1984
 3. జువైనల్ జస్టిస్ యాక్ట్ - 2000
 4. విద్యా హక్కు చట్టం - 2009
38. NCF - 2005 ప్రకారం ఉపాధ్యాయుడి పాత్ర?
 1. నాయకుడు
 2. అనుసంధానకర్త
 3. నిర్దేశకుడు 4. పైవన్నీ
39. NCF - 2005 ప్రకారం జ్ఞానం పట్ల సరైన దృక్పథం కానిది?
 1. ఒక ఉత్పత్తి 2. ఆచరణ
 3. క్రమబద్ధమైన అనుభవం
 4. ఆలోచనతో కూడిన శారీరక నైపుణ్యం
40. కింది వాటిలో సార్వత్రిక ప్రాథమిక విద్య గురించి సరికానిది?
 1. మానవ హక్కుల ప్రకటనలో 26వ ఆర్టికల్ బలపరుస్తుంది
 2. సీఆర్‌సీలో 28వ ఆర్టికల్ బలపరుస్తుంది
 3. భారత రాజ్యాంగంలోని 21 (ఎ) ఆర్టికల్ బలపరుస్తుంది
 4. CRC లో UEE గురించి పేర్కొనలేదు
41. విద్యార్థి తార్కిక శక్తుల అభివృద్ధిలో ఏ శాస్త్రం పాత్ర అద్వితీయమని ఎన్‌సీఎఫ్ చెప్పింది?
 1. విజ్ఞానశాస్త్రం 2. గణితం
 3. సామాజిక శాస్త్రాలు 4. పైవన్నీ
42. సామాజిక శాస్త్రం ప్రధాన కర్తవ్యం?
 1. స్వతంత్ర ఆలోచనా ధోరణి
 2. సామాజిక సమస్యలపై విమర్శనాత్మక ధోరణి
 3. ప్రజాస్వామ్య ప్రవర్తనను మెరుగుపరచడం
 4. పైవన్నీ
43. కళలు శాంతి, ఆరోగ్య విద్యలను ఏమని బోధించాలని ఎన్‌సీఎఫ్ సిఫారసు చేసింది?
 1. ప్రత్యేక పాఠ్య విషయాలుగా
 2. పాఠ్యాంశాల్లో అంతర్భాగంగా
 3. పాఠ్యేతర అంశాలుగా
 4. బోధించకూడదు
44. కింది ఏ అభ్యసన విధానాన్ని ఎన్‌సీఎఫ్-2005 బలపర్చలేదు?
 1. స్వీయ అభ్యసనం
 2. సహకార అభ్యసనం
 3. పుస్తకాధార అభ్యసనం
 4. పరిసరాల్లో అభ్యసనం
45. పాఠశాల జీవితంలో విద్యార్థి జ్ఞాన నిర్మాణంలో - ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని ఎన్‌సీఎఫ్ తెలిపింది?
 1. భాషలు 2. గణితం
 3. విజ్ఞాన శాస్త్రాలు 4. సామాజిక శాస్త్రం
46. ఎన్‌సీఎఫ్ - 2005 ప్రకారం పాఠశాలల్లో ఆంగ్లబోధన ఉద్దేశం?
 1. ద్విభాషా వాదం
 2. బహుభాషా వాదం
 3. ఆంగ్లం మాత్రమే
 4. ఏదీకాదు
47. ఆర్‌టీఐ చట్టం -2005 ప్రకారం ప్రభుత్వం నుంచి సమాచారం ఎలా పొందవచ్చు?
 1. వ్యక్తుల సమూహం
 2. వ్యక్తిగతంగా
 3. రిజిస్టర్డ్ కంపెనీ 4. దిశ స్సొసైటీ
48. 1980లో నియమించిన "తివారీ కమిటీ" ఏ అంశంపై అధ్యయనం చేసింది?
 1. పర్యావరణ పరిరక్షణ
 2. జనాభా పెరుగుదల - సమస్యలు
 3. ఉన్నత విద్య
 4. మహిళా విద్య
49. NCF - 2005 ప్రకారం ఒకటి రెండు తరగతుల్లో ఉండవలసిన మదింపు?
 1. ఎలాంటి పరీక్ష లేకపోవడం
 2. మౌఖిక పరీక్ష
 3. సరళమైన రాత లేదా మౌఖిక పరీక్ష
 4. సిలబస్ ఆధారంగా
50. క్రమశిక్షణ విషయంలో ఎన్‌సీఎఫ్ సిఫారసు గుర్తించండి?
 1. క్లాస్ లీడర్‌ను నియమించి క్రమశిక్షణ బాధ్యతను అతనిపై వేయాలి
 2. పాఠశాలలో యూనిఫాం విషయంలో కఠినంగా వ్యవహరించాలి
 3. స్వీయ క్రమశిక్షణను పెంపొందించాలి
 4. క్రమశిక్షణ గురించి పట్టించుకోకూడదు



### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-3 | 3-4 | 4-2 |
| 5-4 | 6-2 | 7-3 | 8-1 |
| 9-4 | 10-1 | 11-4 | 12-4 |
| 13-1 | 14-4 | 15-2 | 16-3 |
| 17-2 | 18-2 | 19-4 | 20-3 |
| 21-4 | 22-4 | 23-1 | 24-2 |
| 25-4 | 26-3 | 27-2 | 28-3 |
| 29-2 | 30-4 | 31-2 | 32-3 |
| 33-2 | 34-1 | 35-3 | 36-4 |
| 37-2 | 38-2 | 39-1 | 40-4 |
| 41-2 | 42-4 | 43-3 | 44-3 |
| 45-1 | 46-2 | 47-2 | 48-1 |
| 49-1 | 50-3 | | |

ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్

## విప్లవాత్మక సంస్థల యుగం

- 1940 తర్వాత కమ్యూనిస్టు పార్టీ కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు కిసాన్ సభ, దళిత సంఘాలు వంటి విప్లవవాద సంఘాల కార్యకలాపాలు ఊపందుకున్నాయి.
- 1940లో జరిగిన ఉద్యమాల్లో మలబారు కౌలు రైతులు, తెబాగ కౌలు రైతులు తెలంగాణ వెట్టి కులాలు పరాధీన సాగుదారులు క్రియాశీలంగా పాల్గొన్నారు.
- పేదలు, సన్నకారు రైతులు, కార్మికులు, గిరిజనులు, దళితులను సమీకరించి బ్రిటిష్ వారి పాలనపై కాకుండా వడ్డీ వ్యాపారస్థులు, కర్మాగార యజమానులు, ఉన్నత కుల భూస్వాములు వంటి స్థానిక దోపిడీదారులకు వ్యతిరేకంగా సంఘటితపరిచారు.
- నూతన స్వతంత్ర భారతదేశంలో అణగారిన వర్గాల ప్రయోజనాలకు సరైన చోటు కల్పించాలని తరతరాల వాళ్ల కష్టాలు అంతం కావాలని సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని ఈ సంస్థలు కోరుకున్నాయి.
- అప్పటివరకు ధనిక వర్గాలు అధికంగా ఉన్న స్వాతంత్ర్యోద్యమం వీరి చేరికతో కొత్త కోణాన్ని, శక్తిని సంతరించుకుంది. బ్రిటిష్ పాలకులు అంతిమంగా దేశం వదిలి వెళ్లడానికి ఇది సహకరించింది.
- రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఆహార కొరత వల్ల భూమిని కోరుతూ చరిత్రాత్మక పోరాటాలు చేపట్టారు. స్వాతంత్ర్యం కోసం సంప్రదింపుల్లో కాంగ్రెస్ తలమునకలై ఉండటంతో ఈ ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లే స్థితిలో అది లేదు.
- ఈ ఉద్యమాలను అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత ప్రజానాట్య మండలి, అఖిల భారత విద్యా సంఘం వంటి వాటిలోనున్న కమ్యూనిస్టులు నడిపారు.